# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం 07 మార్చి 2024 , పేజీలు 10


## అదిలాబాద్ నూతన జిల్లా కలెక్టర్‌గా రాజన్ని షా బాధ్యతల స్వీకరణ



**అదిలాబాద్, మార్చి06,సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ నూతన జిల్లా కలెక్టర్ గా రాజన్ని షా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా కలెక్టర్ బదిలీ అయ్యారు. 2017 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి రాజాన్ని షా మెదక్ జిల్లా నుండి బదిలీ పై అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవి బాధ్యతలు లాంఛనంగా స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ, అడిషనల్ కలెక్టర్ శ్యామల, డి పి ఆర్ ఓ తిరుమల,ఆర్డిఓ,స్థానిక రెవెన్యూ అధికారులు సిబ్బంది కొత్త కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాభినందనలు తెలిపారు.


## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల ప్రతినిధి,06 మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ పురపాలక సంఘ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ కమీషనర్ సిహెచ్. సతీష్తోతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో అభ్యర్థుల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ప్రతి రోజు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ చాంబర్లో ఇంటి పన్నుల వసూలు వివరాలను పరిశీలించి మార్చి 31వ తేదీ లోగా ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేయడంతో పాటు ట్రేడ్ లైసెన్సులు పూర్తి చేయాలని తెలిపారు. టి.ఎస్.-బి.ఐ.పి.ఎ.ఎస్.లో అందిన దరఖాస్తులకు సంబంధించి అనుమతుల జారీపై వివరాలు పరిశీలించి పురపాలక సంఘ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బంధీగా చేపట్టాలని, నస్పూర్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు, ఆర్.ఓ., టి.పి.ఎస్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల డిసిపిగా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్డీవో



**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 6, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల నూతన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ ను స్థానిక డీసీపీ కార్యాలయంలో మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వి.రాములు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆర్డీవో రాములు,డీసీపీ అశోక్ కుమార్‌కు పూల గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మంచిర్యాల సంబంధించిన పలు అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల తహసిల్దార్ రమేష్ పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

మహిళల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలలో సహజంగా ఉండే ఓర్పు, సహనంతో కుటుంబాన్ని తీర్చిదిద్దడంతో పాటు సమాజంలోని అన్ని రంగాలలో రాణించి దేశ అభివృద్ధికి పాటు పడాలని అన్నారు.

తరువాయి 5లో



## రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.కలెక్టర్ రాజర్ష షా



**ఆదిలాబాద్ మార్చి 06 సూర్య మేజర్ న్యూస్**

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్ష షా కోరారు. బుధవారం రాష్ట్రంలోని 110. రైతు వేదికలలో రైతు నేస్తం అనే కార్యక్రమన్ని హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రారంభించారు,అదిలాబాద్ జిల్లాలో జైనథ్ మండలం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , శాసన సభ్యులు పాయల శంకర్, వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,, సంబంధిత అధికారులు,రైతులతో కలిసి పాల్గొన్నారు,ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందించడం కోసం రైతు నేస్తం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని రైతులకు సీజనల్ వారిగా ఎప్పుడు ఏ పంటలు వేయాలి ఏ ఎరువులు వేయాలి భూమి యొక్క సాంద్రత పంటలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చున్నారు,(26)రకాల పంటల కు వానాకాలం, రభీ సీజన్లో ఏ పంటలు వేయాలి అనే అంశం తెలుసుకోవచ్చని తెలిపారు,పంటలపై బీమా సౌకర్యం కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని ఆయన అన్నారు,వీడియో కాన్ఫరెన్స్‌లో అదిలాబాద్ నుండి రైతు గంభీర్ కేంద్రీయ వ్యవసాయం పై వివరించారు. అనంతరం జిల్లా పాలనాధికారి రాజర్షి షా మాట్లాడుతూ ఈ వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ను జిల్లాలో నాలుగు మండలాలు జైనథ్ ఇచ్చోడ, బోథ్, ఇంద్రవెల్లి లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. శాసన సభ్యులతో కలసి మార్కెట్ యార్డ్‌లోని సోయాను పరిశీలించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీసీసీబీ అధ్యక్షులు. భోజారెడ్డి, పిఏసీఎస్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్,, అధికారులు, ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం 07 మార్చి 2024


# మెరుగైన సమాజం, ప్రజాస్వామ్య స్థాపనలో ఓటు వజ్రాయుధం

## స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

**మంచిర్యాల ప్రతినిధి,06 మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

మెరుగైన సమాజం, ప్రజాస్వామ్య స్థాపనలో ఓటు వజ్రాయుధమని, రాజ్యాంగం భారత పౌరులకు ఇచ్చిన "ఓటు హక్కు" ద్వారా దేశాభివృద్ధికి పాటుపడే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి



కె. చిన్నయ్య, జిల్లా వయోజన విద్య అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ వచ్చే లోక్ సభ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని తెలిపారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) బలమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి పునాది లాంటిందని అన్నారు. 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, డా? బి.ఆర్. అంబేద్కర్ లాంటి మహనీయులు ఎలాంటి తారతమ్యాలు లేకుండా దేశంలోని అందరికీ ఓటు హక్కును కల్పించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. మెరుగైన సమాజం, ప్రజాస్వామ్యం ఆదర్శవంతమైన రాజకీయ నాయకులను ఓటు ద్వారా ఎన్నుకున్నప్పుడే సాధ్యమవుతుందని, 18 సం?లు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకుని, ఇతరులకు కూడా ఓటు విలువను తెలియజేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కుల, మత, ప్రాంత, వర్గ తదితర ప్రతిపాదికన దుర్వినియోగం చేయకుండా మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఓటు హక్కు ఆవశ్యకత, ప్రాధాన్యతను తల్లిదండ్రులకు, ఇతరులకు తెలియజేయాలని అన్నారు. 18 సం.లు నిండిన వారు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, ఎన్నికల సమయంలో పోలింగ్ రోజున అందరు తమ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే బలమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పలు పాటలతో విద్యార్థులకు ఓటు ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో పి.డి. సిద్దయ్య, స్నేహ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డి. శ్రీనివాస్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, నీలిమ, వెంకటేశ్వర్, స్వీప్ సమన్వయకర్తలు రాంచందర్, కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జైనథ్ మార్కెట్ యార్డ్ను సందర్శించిన కలెక్టర్, సమస్యలను విన్నవించిన బి.జి.ఆర్

**ఆదిలాబాద్,మార్చి 06 సూర్య మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన రాజర్షి షా వెంటనే జిల్లాలో పర్యటన మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే జైనథ్ మార్కెట్ యార్డును బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, పిఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డిలు కలెక్టర్ కు అక్కడి పరిస్థితి ని వివరించారు.మార్కెట్ కమిటీలో నిర్మించిన షెడ్లకు పైకప్పులు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా జైనత్, బేల మార్కెట్ యార్డుల్లో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని గోవర్ధన్ రెడ్డి కలెక్టర్ ను కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ త్వరలో ఈ పనులు పూర్తి



అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎం, ప్రవీణ్, ఎడి పుల్లయ్య, మార్కెట్ కార్యదర్శి మధుకర్ తదితరులు ఉన్నారు.

### శ్రీరాంపూర్ ఏరియా

# సివిల్ ఫిట్ కమిటీ ఎన్నిక

**శ్రీరాంపూర్, మార్చ్ 6, సూర్య మేజర్ న్యూస్:**


శ్రీరాంపూర్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఏఐటీయూసీ నూతన ఫీట్ కమిటీ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ డిప్యూటీ సెక్రటరీ మోతుకూరి కొమరయ్య, ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ రామచంద్ర, శ్రీరాంపూర్ సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీగా ఎస్ నాగేశ్వరావు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ టీ మల్లేష్, ఎం సదానందం చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి సందీప్, కోశాధికారిగా ఆర్ లచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎల్ ఏ ఖాన్, రాజేష్ బాబు, ఎస్ నర్సింగరావు, గంగారాం, రాంబాబు, అశోక్, ఎం సందీప్, ఎం రాజేందర్, చీఫ్ అడ్వైజర్గా నూకల రాజయ్య ఎన్నుకోవడం జరిగినది.



# ప్రతి విద్యార్థికి చట్టాలపై అవగాహన ఉండాలి.ఏఎస్ఐ సురేందర్

**తలమడుగు,,06 మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ఇప్పటినుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఏఎస్ఐ సురేందర్ సూచించారు. తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం రోజు బాలికల సాధికారత కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ సురేందర్ హాజరు కాగా ఆయన విద్యార్థులకు తగు సూచనలను అందించారు. చట్టాల గురించి అక్షరాస్యత గురించి క్లుప్తంగా అవగాహన కల్పించారు. బాలికలకు ఉపయోగపడే చట్టాల గురించి వివరిస్తూ ఏ సమస్య ఉన్నా 100 డయల్ కు సంప్రదించాలని కోరారు. విద్యార్థి దశ నుంచి రేపటినాడు మనం ఏమి కావాలో డ్రీమ్స్ రూపంలో పెట్టుకొని ముందుకు సాగితే భవిష్యత్తులో మీరు కోరుకున్న డ్రీమ్ ను పొందిన తర్వాత మీ తల్లిదండ్రుకి మీకు పాటలు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకొచ్చే ప్రయత్నం విద్యార్థులు ఇప్పటినుంచి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావు ఉపాధ్యాయులు లలితా, వినోద్ రెడ్డి, మురళీధర్, సుమలత, రాజేందర్, వెంకటేశ్వర్, రాకేష్, రవీందర్, స్వప్న, రాధిక లు ఉన్నారు.



# మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ సందేశం

**రామకృష్ణాపూర్, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్.**

మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సూపర్ బజార్ చౌరస్తాలో అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్ ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ అభియాన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ లైవ్ కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, భారత ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం 11:30 నిమిషాలకు లైవ్ ద్వారా మహిళా సోదరీమణులను ఉద్దేశించి వారి అభివృద్ధి చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రస్తావించడం జరిగింది, దాదాపు 500 మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు ఆర్మూల పోషం మహిళా శక్తులను ఉద్దేశించి మాట్లాడారు... అలాగే చెన్నూర్ నుండి బిజెపి తరపున పోటీ చేసినటువంటి నాయకులు దుర్గం అశోక్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరడం జరిగింది,ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు డివి దీక్షితులు మండల అధ్యక్షులు రాజేందర్.పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ. జిల్లా కార్యవర్గ సభ్యులు జి రెడ్డి కళదర్ రెడ్డి,సీనియర్ నాయకులు దండు రాజేందర్ చప్పడి నరేష్. మేకల రమేష్. వైద్య శ్రీనివాస్. శ్రీనివాస్ బీజేవైఎం నాయకుడు సంతోష్ రామ్,సాయి,బద్రి సతీష్, రాంకృష్ణోర్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతు సమస్యలు పరిష్కరించడానికే రైతు నేస్తం కార్యక్రమం

- వానాకాలం సాగుకు పంటల భీమా
- వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి
- రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం

**లక్షెట్టిపేట,మార్చి 06 ,సూర్య మేజర్ న్యూస్**

రైతు సమస్యలు పరిష్కరించడానికే రైతు నేస్తం కార్యక్రమమును ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని రైతు వేదికలో 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా







అయన మాట్లాడుతూ.. రైతు సాగును లాభసాటి చేయడమే లక్ష్యంగా, సాగులో నూతన సాంకేతికను రైతులకు అందించనున్నామని అన్నారు. కొత్త వ్యూహాలతో వ్యవసాయ అధికారులు, శాస్త్ర వేత్తలు మధ్య కమ్యూనికేషన్ కల్పిస్తామన్నారు. తద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా క్షేత్ర స్థాయిలో మార్పులు చేపట్టవచ్చున్నారు. రైతులకోసం వచ్చే వానాకాలం నుండి పంట భీమా అమలు చేస్తామన్నారు. రైతుల తరపున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. మారుతున్న సామజిక పరిస్థితుల దృష్ట్యా నూతన టెక్నాలజీని రైతులకు పరిచయం చేస్తామన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కల్పన మాట్లాడుతూ.. రైతులకు నూతన సాంకేతికతపై సర్కారు అవగాహనను కల్పించనుందన్నారు. ఆవిష్కరణలు, విస్తరణ సేవల కోసం వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష అందుబాటులోకి ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ ను అనుసంధానం చేసి రైతుల సమస్యలకు పరిష్కారాలు, సరికొత్త వ్యూహాలపై సర్కారు దృష్టి సారించిందన్నారు. ఖరీఫ్ నుంచి పంటల బీమా పథకాన్ని తిరిగి ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రభాకర్, వివిధ మండల ల కు చెందిన వ్యవసాయ అధికారులు, జడ్పీటీసీ ముత్తే సతన్న, ఎంపీపీ అన్నం చిన్నాన్న మంగ, డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, కౌన్సిలర్ సురేష్ నాయక్, రందేని వెంకటేష్, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్




**బెల్లంపల్లి టౌన్ ,మార్చి 06 ,సూర్య మేజర్ న్యూస్**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని సీఎస్ఐ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, ఐసిడిఎస్ సిడిపిఓ హాజరై మాట్లాడారు. నేటి సమాజం లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా వివరించారు. లింగ వివక్షత పై అవగాహన కల్పించారు మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలని మహిళా సమాజం అభివృద్ధి చెందుతూనే దేశ ప్రగతికి మేలు జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సుకు బడుగు బలహీన వర్గాలు హాజరు కావాలి

... మండల అధ్యక్షులు దండు సాయన్న



**సారంగాపూర్ ,మార్చ్ 06 ,సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీలు బీసీలు ఈనెల నిర్వహించే జాతీయ సదస్సు తేదీ 10-3-2024 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకి విశ్వేశ్వరయ్య భవనం ఖైరతాబాద్ హైదరాబాద్ ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని తెలిపారు. ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ ధనసరి అనసూయ (సీతక్క) పొన్నం ప్రభాకర్ పలువురు హాజరవుతున్నారని కావున సారంగాపూర్ మండల్ నుండి ఎస్సీ ఎస్టీ ఓబీసీలు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వినీత్ ప్రధాన కార్యదర్శి గుడిసెరాం లింగం క్యాషియర్ సతీష్ నరేష్ సుమన్ రగదీశ్వర్ సాయన్న చిన్న గంగన్న అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కుచులాపూర్ సాయిబాబా వార్షికోత్సవానికి ఎమ్మెల్యేని స్వాగతించిన గ్రామస్తులు

**తలమడుగు,మార్చ్ 06, సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామంలో గల శ్రీ సాయిబాబా ఆలయ 28 వార్షికోత్సవన్ని పురస్కరించుకొని అదేవిధంగా ఈనెల 8వ తేదీ అంటే శివరాత్రి నుంచి సప్త కార్యక్రమం నిర్వహించనున్నారు. బుధవారం నుంచి చివరి రోజు 14వ తేదీ వరకు అదే విధంగా 13వ తేదీన సాయిబాబా పల్లకి ఊరేగింపు ఉంటుందని ఈ కార్యక్రమాలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరుకావాలని వారిని స్వయంగా కుచులాపూర్ గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు నేరడిగొండ వెళ్లి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసి స్వాగతం పలికారు. గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవానికి కూడా రాగలరని కోరారు. ఎమ్మెల్యేను స్వాగతం పలకడానికి వెళ్లిన సభ్యులు మోతే దేవరావు, సల్ల సుధాకర్, దారట్ల జనార్ధన్, దెబ్బడి సంతోష్, గీస మల్లయ్య తదితరులు ఉన్నారు.



## కారు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన నాతరి స్వామి

బెల్లంపల్లి టౌన్, మార్చి 6 సూర్య మేజర్ న్యూస్

అందుగులపేట, మెయిన్ హైవే రోడ్డుపై కారు డివైడర్ కు తగిలి ప్రమాదవశాత్తు గాయపడి, మంచిర్యాల చౌరస్తా దగ్గరలో గల ప్రవీణ్ బుద్దే, ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న, జంబోజుల ప్రసాద్ని, పరామర్శించిన, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మరియు తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ ఈసా డాక్టర్ ప్రవీణ్ బుద్ధితో మాట్లాడి ప్రత్యేక చికిత్స చేసి తొందరగా కోలుకునే విధంగా చేయాలని డాక్టర్తో మాట్లాడి గాయపడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే విధంగా మంచి చికిత్స చేయాలని డాక్టర్ ని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో, మండల ప్రధాన కార్యదర్శి జాడి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం గోపాల్, దూడ మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భామల్లపల్లి తదితరులు పాల్గొన్నారు.



## సారంగాపూర్ ఎస్సైగా చంద్ర మోహన్

**సారంగాపూర్, మార్చ్ 06, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ ఎస్ఐగా కే చంద్ర మోహన్ బదిలీపై వచ్చినట్లు సమాచారం. ఇక్కడ పనిచేసిన కృష్ణ సాగర్ రెడ్డి కడం కు ఇటీవల బదిలీ కాగా ఆయన స్థానంలో నిర్మల్ రూరల్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న చంద్ర మోహన్ ను బదిలీ పై వచ్చి నూతన బాధ్యతలు చేపట్టారు.



సూర్య

# ఇకనుంచి కరెంటు బిల్లు జీరో... జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి






**తలమడుగు,మార్చి06,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు నెరవేర్చడమే లక్ష్యంగా దూసుకు వెళ్తుందని అందులో భాగంగానే గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత కరెంటు 0 జీరో బిల్లు పథకాన్ని బుధవారం తలమడుగు మండలంలోని సఖినాపుర్ గ్రామంలో మండల జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని త్వరలోనే అన్ని గ్యారెంటీలు నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధిని దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఆదివాసీల కోసం ఆలోచించి చెప్పగానే వెంటనే స్పందించి పది ట్రాన్స్ఫార్లను వేయించి ఆదివాసీలకు అండగా నిలిచిన ఏఈ సతీష్ కుమార్ ను జడ్పిటిసి అభినందించారు. ఏఈ సతీష్ కుమార్ మాట్లాడుతూ జీరో బిల్లు రానివారు సుదూర ప్రాంతాల్లోకి వెళ్లిన వాళ్లు కూడా ఎవరైనా ఇంకా జీరో బిల్లు పొందని వారు ప్రజాపాలన దరఖాస్తు నంబర్ను తీసుకువెళ్లి చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మారుతి, మండల కన్వీనర్ రాజేశ్వర్, ఏఈ సతీష్ కుమార్,సబ్ ఇంజనీర్ సాయి ,మాజీ జెడ్పీటీసీ బాబాన్న,నాయకులు వెంకన్న,రమేష్ రెడ్డి,గ్రామస్తులు ఉన్నారు.

## రాజరాజేశ్వరి దేవాలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు




**సిరికొండ,మార్చి 06 ,సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల లోని సుంకిడి గ్రామంలో రాజరాజేశ్వరి దేవాలయము మహా శివరాత్రి మహోత్సవాలు తేదీ 6 నుండి 10 వరకు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సుంకిడి గ్రామ పటేల్ మెస్రం గోపిచంద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివరాత్రి వేడుకల్లో రాజరాజేశ్వరి మందిరంలో ఐదు రోజులు జాగరణం చేస్తారు శనివారం రాజరాజేశ్వరి మందిరంలో మహా పూజ ఉంటుందని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం సప్త భజన పోతి పురాణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జిల్లగాట మహారాజ్ కుమరం దేవరావ్, మహారాజ్ బొబ్బిలి గంగాపూర్. కేశవ్ మహారాజ్, ఇచ్చోడ యశ్వంత్ రావు మహారాజ్, అమృత్ మహారాజ్, యాదవ్ రావ్ మహారాజ్ వస్తారని పేర్కొన్నారు. శివరాత్రి సందర్భంగా ప్రతి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, మెస్రం గోపిచంద్ దేవరి, మెస్రం ఇంద్రు, మహాజన్ సిడం జంగు, కార్బారి, ఆత్రం జలపతిరావు, సిడం మహదు, లక్ష్మణ్, పెందుర్ జంగు, మెస్రం మహదు, కుమరం జంగు గ్రామ యూత్ యువకులు గ్రామ పెద్దలు వచ్చే భక్తులను అన్నదానానికి ఉంటున్నారని గ్రామస్తులు తెలిపారు.

## ఐదు లక్షల డి ఎం ఫ్ టి నిధులతో డ్రేయిన్ పనులు ప్రారంభించిన నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు

**శ్రీరాంపూర్, మార్చ్ 6, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీకి నాలుగు కోట్ల రూపాయల డిఎంఎఫ్టి మంజూరు కావడం జరిగింది అని,అందులో భాగంగా బుధవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు ప్రశాంత్ (నగర్) లో అభివృద్ధి పనులను ప్రారంభించిన నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిల్ల వేణు. ఆయన మాట్లాడుతూ మన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కృషి ఫలితంగా డిఎంఎఫ్టి మంజూరు కావడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ సుబ్బారెడ్డి ,నస్పూర్ టౌన్ అధ్యక్షులు బండారి సుధాకర్, సింగిల్ విండో డైరెక్టర్ ధరణీ మధుకర్, మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను ఆదరించింది కేవలం బీజేపీ మాత్రమే



**గుడిహత్నూర్,మార్చి06,మేజర్ సూర్య న్యూస్**

మహిళలను ఆదరించేది బీజేపీ మాత్రమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు బుధవారం మండల కేంద్రం లోని శివ కళ్యాణం మండపం లో శక్తి వందన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన అనంతరం మహిళలకు పెద్దపీఠ వేసింది బీజేపీ మాత్రమే అని అన్నారు, మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలములు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు ఈ సందర్భంగా వర్చుల్ విధానం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడారు మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, డాక్టర్ లక్ష్మణ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు శివ, బిసి మోర్చా మండల అధ్యక్షుడు భగవాన్, మాజీ ఉప సర్పంచ్ జగన్ మండల నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్కా ఆడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

**కాగజ్ నగర్, 06 మార్చి, సూర్య మేజర్ న్యూస్:**



కాగజ్నగర్ పట్టణంలోని ఇర్ఫాన్ నగర్ కాలనీకి చెందిన షేక్ రియాజ్ అనే వ్యక్తి మట్కా ఆడుతుండగా కాగజ్నగర్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ దాడిచేసి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్నగర్ టౌన్ సీఐ శంకరయ్య ఆదేశాల మేరకు, తమకు అందిన పక్కా సమాచారంతో ఇర్ఫాన్ నగర్లో తణిఖీలు చేపట్టగా షేక్ రియాజ్ అనే వ్యక్తి మట్కా ఆడుతూ పట్టుబడ్డాడని, అతని వద్ద నుండి మట్కాకు సంబంధించిన చిట్టీలు, ఒక సెల్ ఫోన్, 1230 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. పట్టణంలో మట్కా, జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెద్ద బుగ్గ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లి, మార్చి 6, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దబుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి బుగ్గ జాతర ఏర్పాట్లను బుదవారం బెల్లంపల్లి ఏ సీపీ ఏ రవికుమార్ పరిశీలించారు. ఈ నెల 7,8,9 తేదీల్లో మూడురోజుల పాటు ఈ జాతహర ఇక్కడ జరుగు తుంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. జాతరకు లక్షకు పైగా భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి హాజరు కానున్నందున పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఏసీపీ కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రాంభట్ల వేణుగోపాల్ దేవునికి లక్ష బిల్వార్చన చేశారు. ఏసీపీ వెంట బెల్లంపల్లి రూరల్ సీ ఐ ఎం డీ అఫ్జకొద్దీన్, తాళ్ళ గురికాల ఎస్సై జి నరేష్,ఆలయ కమిటీ డైరెక్టర్ లు అభినవసంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకూరి శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# ఈ దారిలో వెళ్లాలంటే ప్రాణాలను అరచేతలో పెట్టుకొని వెళ్లవలసిందే

**- కంకర రోడ్డుపై ప్రయాణం సాగేదెలా.**

**- అత్యవసర సమయంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**బెల్లంపల్లి, మార్చి06, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం సబ్ స్టేషన్ నుండి 10 కిలోమీటర్ల దూరంలో సాలిగం స్టేజి వరకు రోడ్డు వెడల్పులో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం ఉన్న కాస్త సింగిల్ రోడ్డు రోడ్డు తీశారు గత ప్రభుత్వంలో కన్నెపల్లి సబ్ స్టేషన్ నుండి శాలిగాం వరకు డబల్ రోడ్డు పనులు ప్రారంభించడం మొదలుపెట్టారు. ఈ దారిపై వెళ్లాలంటే ప్రాణాలను సైతం అరచేతుల్లో పెట్టుకొని వెళ్ళవలసి వస్తుంది. ఈరోజు వరకు గత ప్రభుత్వంలో ప్రారంభించిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పూర్తి కాలేక పోతుంది. నిత్యం వందల సంఖ్యలో ఆటోలు, బైకులు బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి నుండి కొమరం భీం జిల్లా దహేగాం, పెంచికల్పేట్ మోట్లగూడెం, రాంపూర్ వరకు ఆటోలు బైకులు మరియు ఆర్టీసీ బస్సుల ద్వారా వేల సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల బైకులు కంకర వేసి విడిచిపెట్టిన రోడ్డుపై వెళ్లడం వలన ద్విచక్ర వాహనాలపై నుండి కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులు ఎమర్జెన్సీ హాస్పటల్ , గర్భిణీ స్త్రీలను దహేగాం మండలం నుండి బెల్లంపల్లి కి వచ్చుటకు ఖాళీగా ఉంది కన్నెపల్లి సబ్టేషన్ వరకు వచ్చుటకు 45 నిమిషాల సమయం పడుతుంది. అదే సమయంలో ఎమర్జెన్సీ కేసులు ఆటోలలో తీసుకొని వస్తుండగా మార్గం మధ్యలో కంకర వేసిన రోడ్డుపై ఆటోలు వెళ్లడం వలన ఆటో టైర్లు పగిలిపోయి ఆగిపోతున్నాయి. అట్ల కాస్త సమయం పడుతుంది ఇప్పటికైనా ఇప్పుడున్న ప్రభుత్వం కన్నెపల్లి సబ్టేషన్ నుండి సాలింగం వరకు కంకర వేసి విడిచిపెట్టిన రోడ్డును బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవ తీర్చుకొని వీలైనంత తొందరలో రోడ్డు పనులు ప్రారంభించాలని చెప్పి వారికి తెలియజేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అందించిన విషయం తెలిసిందే తద్వారా ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే కన్నపల్లి సబ్టేషన్ నుండి సాలిగం స్టేజ్ వరకు పది కిలోమీటర్ల మేరకు 15 నెలలుగా కంకర్ వేసి విడిచిపెట్టిన



రోడ్డుపై కంకర తేలిన రోడ్డు పైన ఆటోలు నడవడం వలన ఆటో టైర్లు 15 రోజులకు ఒకసారి ఆటోలు, బైక్ టైర్లు పగిలిపోతున్నాయి. దుమ్ముతో రోడ్డు కనబడకుండా మరియు ఆపుకొని వెళ్లాల్సి వస్తుంది కనీసం రోడ్డు కాంటాక్ట్ ఆ రోడ్డుకు నీళ్లు కూడా పట్టించడం లేదు కన్నపెల్లి సబ్ స్టేషన్ నుండి శాలిగా స్టేజి వరకు రోడ్డు నిర్మించుటకు కాంట్రాక్ట్ తీసుకున్న రోడ్డు కాంట్రాక్టర్ పైన బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ చర్యలు తీసుకొని వీలైనంత



తొందరలో రోడ్డు పనులను పరిశీలించి రోడ్డు పూర్తి చేయించాలని నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ,ఆటో డ్రైవర్లు, ప్రజలు వాపోతున్నారు.

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో నారి శక్తి అభియాన్ వర్చువల్ కార్యక్రమం

**మంచిర్యాల రూరల్,మార్చి 6,సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల పట్టణంలోని హమాలివాడలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారి శక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలను ఉద్దేశించి వర్చువల్ గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని పెద్ద ఎత్తున మహిళలు తిలకించారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ కేంద్రంలో నారీ శక్తి వందన్ అభియాన్ కార్యక్రమాన్ని జాతీయ పార్టీ పిలుపుమేరకు నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున మంచిర్యాల నియోజకవర్గ కేంద్రం హమాలివాడలో నారి శక్తి వంధన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళాతో ప్రత్యక్షంగా మాట్లాడి కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాల పాలనలో మహిళల కోసం అమలు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమం పథకాలు ప్రత్యక్ష ప్రసారాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా మహిళలకు వివరించడం జరిగింది. ఈ ప్రత్యక్ష ప్రసారం ద్వారా నరేంద్ర మోడీ మాట్లాడుతూ మహిళా మణులను వచ్చే ఎన్నికల్లో బిజెపికి 400 పైగా సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా మహిళలు ఏ విధంగా లబ్ది పొందారో ఆయన తెలియజేశారు,రానున్న రోజుల్లో మహిళా మణులు మరిన్ని పథకాలు పొందే విధంగా,ఆర్థికంగా బలపడే విధంగా వచ్చే పరిపాలనలో రూపు దిద్దుతామని తెలియజేశారు .మీరందరూ నా కుటుంబ సభ్యులని మహిళల అభ్యున్నతికి మరిన్ని సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రవేశపెడతమని నరేంద్ర మోడీ తెలిపారు. నారి శక్తి వందన్ అభియాన్ జిల్లా ఇన్చార్జ్ , బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రజనీష్ జైన్ మాట్లాడుతూ కుటుంబ సంసారం తో పాటు మహిళలు ఆర్థికంగా పురోగాభివృద్ధి చెంది కుటుంబాన్ని ముందుకు నడపాలన్న ఉద్దేశంతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్న తపనతో నరేంద్ర మోడీ మహిళల కొరకు అనేక రకాల కేంద్ర పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో చాలామంది మహిళలు భాగస్వాములై పథకాలు తీసుకొని లబ్ధి పొందుతున్నారని,అర్హులైన వారు ఇంకా కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా లబ్ధి పొందలేదని వారందరినీ పథకాలలో లబ్ధి పొందేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారునారీ శక్తి అభియాన్ లో భాగంగా ప్రతి అసెంబ్లీలో ప్రభుత్వం పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులను గుర్తించి మన భారత ప్రధాని నరేంద్ర మోడీ రాసిన పత్రాన్ని వారికి ఇచ్చి వారి బాగోగులు తెలుసుకొని మహిళా మణులు మరింత ఆర్థికంగా బలపడాలన్నదే నరేంద్ర మోడీ ఆకాంక్ష అని తెలియజేయడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు,నారి శక్తివందన్ మహిళ ఇంచార్జ్ సోమారపు లావణ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు జోగులశ్రీదేవి , మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బోయిని హరికృష్ణ, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు పచ్చ సప్న , ఆకుల సంతోష్ , పచ్చ వెంకటేశ్వర్లు , జయరాం, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్,మహిళలు పాల్గొన్నారు.



## మహిళల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



( మొదటి పేజీ తరువాయి )

సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. దేశ జి. డి. పి. అభివృద్ధిలో ప్రతిరోజు మహిళలదే పై చేయి ఉంటుందని, సమాజ సేవలో ముందుండడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలతోనే సృష్టి మనుగడ జరుగుతుందని, వివక్షత లేకుండా అన్ని రంగాలలో వారిని ప్రోత్సహించాలని అన్నారు. మహిళలకు ఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని, వారికి సముచిత స్థానం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత పదవులలో రాణిస్తారని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక భద్రతా చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు క్రీడలు, ఉద్యోగాలు లాంటి ప్రతి రంగంలో ముందుండాలని, జాతీయస్థాయిలో క్రీడారంగంలో నిర్వహించే పోటీలలో పాల్గొని



దేశానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు అన్ని రంగాలలో మహిళలు రాణిస్తున్నారని, స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక స్వావలంబన దిశగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని రంగాలలో తమదైన గుర్తింపుతో రాణించాలని తెలిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళలు ప్రతి ఒక్కరు చదువు, ఉద్యోగం, రాజకీయం, సామాజికంగా అన్ని రంగాలలో రాణించాలని, పిల్లలకు నైతిక విలువలు కలిగిన విద్యను అందించి వారిని ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూర్ మహిళ అధికారులు, ఉద్యోగులు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలను జిల్లా కలెక్టర్, ఆసిఫాబాద్ శాసనసభ్యులతో కలిసి సన్మానించారు. అనంతరం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖచ్చితంగా ఓటు హక్కును వినియోగించుకుంటామని అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# 10వ తరగతి ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

10వ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచే విధంగా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆర్. డి. ఓ. లోకేశ్వర్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి పోలీసు, విద్యుత్, వైద్య ఆరోగ్య, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులతో 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను జిల్లాలో 37 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 6 వేల 595 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్షల నిర్వహణ కొరకు 37 మంది వివిధ శాఖల అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్, మొబైల్స్ వార్డ్ ఉందా లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా ఇన్విజిలేటర్లు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేతతో పాటు పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్ నిషేధం ఉంటుందని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విధంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు ప్రణాళికాబద్ధంగా బస్సులు నడిపించాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్స కిట్లతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతూ వైద్య సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు విద్యుత్తు సరఫరా లోపం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సి.సి. కెమెరా ఏర్పాటు చేయాలని, చీఫ్ ఇన్విజిలేటర్లు ఒక రోజు ముందుగా ఇన్విజిలేటర్లకు తగు సూచనలు అందించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరీక్ష ఏర్పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా సాగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం భట్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జనరల్ మేనేజర్ కార్యాలయంలో మహిళలకు ఆటల పోటీలు



**శ్రీరాంపూర్, మార్చ్ 6, సూర్య మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఉన్న సెంట్రల్ నర్సరీలో బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగినిలకు బాంబ్ బ్లాస్ట్, తగ్ ఆఫ్ వార్, త్రో బాల్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీజీమ్ పర్ పి అరవింద రావు ఈ ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి వై పీఎం రాజు , సీనియర్ పి ఓ లు పి కాంతారావు, సునీల్ ,సంతాన్ , ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి ,లా ఆఫీసర్ ప్రబంధిత, ఫైనాన్స్ అధికారులు పద్మ , శేష కుమారి , డాక్టర్ ఎం మనీషా, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి ఇద్దరికి తీవ్రగాయలు

**బోథ్ టౌన్,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని నిగిని గ్రామానికి చెందిన వికాస్ అనే వ్యక్తి నేరడిగొండ మండలం బోరిగాం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగ, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు . నిగిని గ్రామానికి చెందిన జాదవ్ వికాస్ మృతదేహాన్ని బోథ్ ప్రభుత్వ దవాఖాలలో పోస్టుమార్టం చేయించడం జరిగింది. ప్రమాదానికి గల కారణాలు తెలియలేదు.

# ప్రజలను దోచుకోవడానికి ఎల్ఆర్ఎస్..బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్ టౌన్,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధ్యక్షతన కాంగ్రెస్థ పార్టీకి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించడం జరిగింది. బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎల్.ఆర్.ఎస్‌కు వ్యతిరేకంగా ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అబద్దాల హామీలకు చిరునామగా కాంగ్రెస్ పార్టీ మారిందని,ఇంకా రైతులకు రైతు బందు వెయ్యని మీ ప్రభుత్వనికి రైతులు త్వరలో తగిన బుద్ధి చెప్తారు అని అన్నారు,అదేవిధంగా రైతులకు రెండు లక్షలు రుణమాఫి ఏమైంది అని అన్నారు, పెరుగన్నం తింటున్న రైతుల నోట్లో పురుగుల మందు పోసి అరుగు మీద పడుకోబెడుతుంది మీ కాంగ్రెస్ ప్రభుత్వం,వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మీ పార్టీ కి రైతులు తగిన బుద్ధి చెప్తారు అని ఎమ్మెల్యే తీవ్రంగా విమర్శించారు. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని అప్పుడు అడ్డగోలుగా మాట్లాడిన ఇప్పటి కాంగ్రెస్ మంత్రులు ,ఇప్పుడు నోరు ఎందుకు తెరవడం లేదో చెప్పాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు. ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలి అని అన్నారు. అప్పుడు ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ మాట్లాడిన రేవంత్, భట్టి విక్రమార్క, సీతక్క, కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి వంటి కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎందుకు మౌనం వహించారో ప్రజలకు తెలపాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమభద్దీకరణ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.



గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ తో సహా ఉప ముఖ్యమంత్రి, మంత్రులు అందరు కూడా ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని, ప్రజల దగ్గర ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండానే రెగ్యులరైజ్ చేస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు, ఇదే కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. మరి ఇప్పుడు రాష్ట్ర ప్రజల జేబుల నుంచి డబ్బులను దోచుకోవడానికే ఎల్ఆర్ఎస్ ను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద మార్చి 31వ తేదీ లోపల ఎల్ఆర్ఎస్ డబ్బులు కట్టాలని దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్ కాల్స్ చేయడం జరుగుతుందని, మరీ ఇది రాష్ట్ర ప్రజల రక్తాన్ని తాగడం కాదా అని ప్రశ్నిచారు. ఇదే ఎల్ఆర్ఎస్ అంశం పైన మంత్రి సీతక్క మాట్లాడుతూ డబ్బులు దోచుకోవడానికే ఎఆర్ఎస్ పెట్టారని మాట్లాడింది, మరి ఎప్పుడు ప్రజల నుంచి డబ్బులు దోచుకుంటున్నప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ కార్యక్రమం పైన కోర్టులో కేసు వేసిన మరో మంత్రి కోమటిరెడ్డి ఇప్పుడు ఆ కేసును వెనక్కి తీసుకున్నారా లేదా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పైన మరోసారి ఎల్ఆర్ఎస్ వద్దు అంటూ కేసు వేస్తారా అనే విషయాన్ని తెలియజేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడం కోసం అడ్డగోలుగా ఇచ్చిన హామీల అన్నింటిని తూచా తప్పకుండా అమలు చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. మొత్తం రాష్ట్ర ప్రజల నుంచి ఈ ఎల్ఆర్ఎస్ ద్వారా 20వేల కోట్ల రూపాయలను దోచుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. అధికారంలో లేనప్పుడు ఒక తీరుగా అధికారంలో ఉన్నప్పుడు మరొక తీరుగా మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రుల వైఖరి పైన అనిల్ జాదవ్ తీవ్రంగా మండిపడ్డారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ కార్యక్రమంలో ఎలాంటి చార్జీలు వసూలు చేయబోమని ప్రకటించాలని, లేకుంటే భవిష్యత్తులో న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరింస్తున్నము అని అన్నారు.

### ఎమ్మెల్యే నోట రెవెన్యూ డివిజన్ మాట :-

గతంలో రేవంత్ రెడ్డి బోథ్ పర్యటన సమయంలో బోథ్ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా చేస్తానని రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,అలాగేబోథ్ లో ప్రభుత్వ జనరల్ డిగ్రీ కాలేజ్, ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తానన్న మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఎమ్మెల్యే అనిల్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే కుప్టి ప్రాజెక్టు పనులను అతి తొందరగా ప్రారంభించాలని, లేని పక్షంలో తాము ప్రజల పక్షాన నిలబడి ధర్నా చేస్తామని కాంగ్రెస్ పార్టీని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**శ్రీరాంపూర్, మార్చ్ 6, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మునిసిపల్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ బి రాహుల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆడిషినల్ కలెక్టర్ ని కమిషనర్,ఛైర్మన్ స్వాగతం పలికారు. ఆతరువాత అడిషనల్ కలెక్టర్ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకారణ ఎలా జరుగుతుంది అని, దరఖాస్తులు అన్ని రోజు వారిగా తీసుకొని ఏ రోజువి ఆరోజే ఆన్లైన్ చేయాలని అలాగే అక్కడికి వచ్చిన దరఖాస్తు దారులను మీరు మొదటి విడతలో ఎందుకు దరఖాస్తు చేసుకోలేదు అని అడిగి తెలుసుకున్నారు. ఆతరువాత కమిషనర్ ఛాంబర్లోకి వెళ్లి కమిషనర్ తో నస్పూర్‌లో ఇంటి పన్నుల వసూళ్లు ఎలా జరుగుతున్నాయి అని, అడిగి తెలుసుకున్నారు. మార్చ్ 31 వరకు ఇంటి పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు వంద శాంతం పూర్తి చేయాలని ఆదేశించారు . ఆ తరువాత టీఎస్ బైపాస్‌లో పరిమిషన్లు ఎలా ఇస్తున్నారు అని, అప్లికేషన్ చేసుకున్న దరఖాస్తులు ఎన్ని రోజులకు పరిమిషన్లు ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆతరువాత శానిటేషన్ పనులు మంచిగా చేపించాలని నస్పూర్ పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ సూరిమిల్ల వేణు, కమిషనర్ సి హెచ్ సతీష్, ఆర్ ఓ సతీష్, టీపీస్ సతీష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొలువులు సాధించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**భైంసా,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో పనిచేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నలుగురు ఉపాధ్యాయులను, పాఠశాలలో కొత్తగా నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగానికి నియమితులైన చాతరాజు దీప్తిని పాఠశాల ప్రిన్సిపాల్ జబ్బర్,వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్ ఘనంగా సన్మానించారు. గురుకుల పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సాల్వే రవి,గతంలో హిందీ ఉపాధ్యాయునిగా పనిచేసిన సయ్యద్ మిన్హాజ్, పాఠశాలలో వార్డెన్ గా పనిచేస్తున్న అబ్దుల్ రఫీక్ గురుకుల టిజిటి హిందీ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎన్నికయ్యారు. అలాగే పాఠశాలలో అవుట్ సోర్సింగ్ విభాగంలో స్టాఫ్ నర్స్ గా పనిచేసిన కాశిఫ్ నిర్మల్ జిల్లా మెడికల్ కళాశాలలో స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని తోటి ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు అభినందించారు.



## జిల్లా గ్రంధాలయ శాఖ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న జిల్లా గ్రంథాలయ శాఖ నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణ పనులను డి. ఈ. శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ శాఖ నూతన భవన పనులను వారం రోజులలోగా పూర్తిచేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్మిస్తున్న భవనాన్ని త్వరగా పూర్తిచేసి మిగిలిన నిధులను గ్రంథాలయానికి సంబంధించి ఇతర పనులకు వినియోగించాలని సూచించారు. పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పత్రికలు, పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, ఏ. ఈ. కిరణ్, లైబ్రేరియన్ సదానందం, గుత్తేదారు అమర్ బీన్ హైమద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ..జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2024-25 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఉత్తర్వుల మేరకు హైదరాబాద్‌లోని బేగంపేట్, రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో 1వ తరగతిలో ప్రవేశం కొరకు అర్హులైన గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. గోండు / నాయక్‌పోడ్ / పర్ధాన్ (03), కొలాం / ఆంద్ (01), లంబాడా (01) ఇతర గిరిజనులు (01) మొత్తం 6 సీట్ల ద్వారా ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు. అభ్యర్థులు జూన్ 1, 2017 నుండి మే 31, 2018 మధ్య జన్మించి ఉండాలని, బోనఫైడ్, ఆయా మండలాల తహసిల్దార్ చే జారీ చేయబడిన జనన తేదీ, ఆదాయ, నివాస, కుల ధృవీకరణ పత్రాల నకలు దరఖాస్తుతో జత చేసి అందించాలని, ఈ నెల 14వ తేదీన డ్రా తీయడం ద్వారా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రిఫ్రెషర్ కోర్సు పూర్తిచేసిన కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్

### - బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హాజరు

**బెల్లంపల్లి, మార్చి 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మేడ తిరుపతి రిఫ్రెషర్ కోర్సును పూర్తి చేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. "యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ – మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్" సహకారంతో "హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్ – ఉస్మానియా యూనివర్సిటీ" వారి ఆధ్వర్యంలో ఈ కోర్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. "ఆన్లైన్ రిఫ్రెషర్ కోర్స్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్" అనే అంశంపై జరిగిన ఈ రిఫ్రెషర్ కోర్సులో కళాశాల కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మేడ తిరుపతి భాగస్వామ్యం అయ్యారు. 12-02-2024 నుండి 24-02-2024 వరకు ఆన్లైన్ వేదికగా నిర్వహించిన ఈ రిఫ్రెషర్ కోర్సులో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తూనే కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మేడ తిరుపతి ఈ కోర్సును పూర్తిచేశారు. ఈ కోర్సులో ఆయన భాగస్వామ్యమైన తీరును దృష్టిలో ఉంచుకొని నిర్వాహకులు ఆయనకు ఏ గ్రేడ్ ను ప్రకటిస్తూ సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పోస్టు ద్వారా కళాశాలకు పంపించారు. ఈ మేరకు బుధవారం ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఆ ధ్రువీకరణ పత్రాన్ని మేడ తిరుపతి అందుకున్నారు. కోర్సు చేయుటకు అవకాశం కల్పించిన సంబంధిత సీసీఈ అధికారులు మరియు ఉస్మానియా యూనివర్సిటీ అకాడమిక్ స్టాఫ్ కాలేజీ అధికారులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ మేడ తిరుపతి ని అభినందించారు. కళాశాలలోని ఇతర అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు కూడా ఇలాంటి రిఫ్రెషర్ కోర్సులు చేసి వారి యొక్క బోధన నైపుణ్యాలను అంతకంతకూ మెరుగుపరుచుకోవాలని ఆకాంక్షించారు. త్వరలో మరికొంతమంది బోధన సిబ్బంది కూడా రిఫ్రెషర్ కోర్సులలో భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. ఈ రిఫ్రెషర్ కోర్సులో భాగస్వామ్యం అయ్యేందుకు తనకు అన్ని విధాలా పూర్తిస్థాయిలో ప్రోత్సహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ కు కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మేడ తిరుపతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రిఫ్రెషర్ కోర్సును పూర్తి చేసుకున్న కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మేడ తిరుపతిని కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది అభినందించారు.



## పాఠశాలను పునర్ ప్రారంభించిన సోయం కృష్ణవేణి

**సిరికొండ మార్చి 6 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని కుంటగుడ గ్రామపంచాయతీ పరిధిలోని పాలవాగు గ్రామంలోని బుధవారం పాఠశాలను పునర్ ప్రారంభించిన సోయం కృష్ణవేణి మారుమూల గ్రామమైన పాలవాగుకు కంప్యూటర్ యుగంలో కూడా పాఠశాల లేదని గమనించి తన సొంత డబ్బులతో పాఠశాలను ప్రారంభించి పిల్లలకు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు అలాగే విద్యా వాలంటరీ జీతం ఇచ్చి పాఠశాలను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో సిరికొండ బీజేపీ మండల్ అధ్యక్షులు అమోల్ గారు, బిజెపి పార్టీ బీసీ మోర్చ మండల అధ్యక్షులు సంతోష్.బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు భీంరావ్ యాదవ్ రావ్ గ్రామస్తులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షా సమావేశం



**నిర్మల్ మార్చి 6, సూర్య మేజర్ న్యూస్**

నీతి ఆయోగ్ కార్యక్రమంలో కడెం మండలానికి పదవ స్థానం రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కడెం ఎం.పీ.డీ.వో కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పమలు పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయం, పోషకాహారం, జలవనరులు, ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, మౌలిక సదుపాయాలు వంటి అంశాలలో నీతి ఆయోగ్ కింద దేశ వ్యాప్తంగా అభివృద్ధి పురోగతిపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లా లో వందశాతం అమలుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు,బాలింతలకు పోషకాహారం అందించాలని సూచించారు.నిర్మాణంలోనున్న అంగన్వాడీ కేంద్రాలను త్వరితగతిన పూర్తీ చేయాలనీ, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పోషణ్ అభియాన్ లో అంగన్వాడీ లకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.ఏ.ఎన్.ఎం,ఆశా వర్కర్లను పూర్తి స్థాయిలో నియమించాలని, కడెం, పెంబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త హీనత, టీబీ, డయాబెటీస్ వంటి రోగులకు నాణ్యమైన చికిత్సలు అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలలో అక్షరాస్యతా శాతం పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, వంట గదులు, త్రాగునీరు, మరుగుదొడ్ల వంటి వసతులు కల్పించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులపై ఉపాధ్యాయులకు శిక్షణలు అందించాలని సూచించారు. పశువులకు వంద శాతం వాక్సినేషన్ లు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయము తో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో డీ.ఆర్ డీ.వో విజయ లక్ష్మి, డీ.ఈ.వో రవీందర్ రెడ్డి, డీ.ఎం .ఎచ్.ఓ ధనరాజ్, డిపిఓ శ్రీనివాస్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి పీ.వై. రమేష్, డిటిడిఓ అంబాజీ, ఎల్.డి.ఎం చంద్రశేఖర్, ఎంపిడిఓ లు రమాకాంత్, అరుణ, ఇతర శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయిన కొమరయ్యను మానవత్వంతో ఆదుకున్న కాలనీవాసులు

**రామకృష్ణాపూర్, మార్చి 06, సూర్య మేజర్ న్యూస్.**



రామకృష్ణాపూర్ మల్లికార్జున నగర్‌లో గత 15 రోజుల క్రితం గుడిసె కొమురయ్య ఇల్లు సాట్ సర్క్యూట్ వలన పూర్తిగా దగ్ధం కావడం జరిగింది, కొమురయ్యది నీరుపేద కుటుంబం కావడం వలన కాలనీ సింగరేణి కార్మికులు యువకులు 26,500/- రూపాయలు ఆర్థిక సహాయం, 25 కేజీల బియ్యం, ఎలక్ట్రికల్ మెట్రియల్ అందించడం జరిగింది. తనకు సహాయం అందించిన ముటిక రవి, మేకల రమేష్ , మెరుగు రమేష్ ,మల్లెపూలు అనిల్ , మాదిరే రమేష్,సిరిమల్ల సుధాకర్ ,యూత్ నాయకులు సంగ రవి, వాసం అజయ్, వెల్మరెడ్డి రాం రెడ్డి , రాజేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పల్లె రాజు,టి పిసిసి కార్యదర్శి రఘునాథ్ రెడ్డి , అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్ , సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్, బింగి శివకిరణ్,పలిగిరి కనకరాజు,కౌన్సిలర్స్ పుల్లురి సుధాకర్,నాయకులు జంగంపల్లి మల్లయ్య ఆర్నే సతీష్,గుడ్ల శ్రీనివాస్ తదితరులకు కుమరయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ కట్టడాలను నిలిపేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు



**బెల్లంపల్లి, మార్చి 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బూడిద గడ్డ బస్తికి చెందిన జూపాక లక్ష్మీనారాయణ ఇంటి పక్కన ఉన్న భూమిలో తన పక్కనే ఉన్న జక్క రమణ భూమిని కబ్జా చేసి అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారని, ఈ అక్రమ కట్టడాన్ని వెంటనే ఆపివేయాలని కోరుతూ జూపాక లక్ష్మీనారాయణ బుధవారం మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి చర్యలు చూసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నిర్మల్ మార్చి 6 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ డిపోలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు.ఈ నెల 8 న మహిళా దినోత్సవం ఉండగా 8 తేదీన మహాశివరాత్రి పండగ ఉన్నందున మరియు నిర్మల్ డిపో నుండి అత్యధికంగా శైవ క్షేత్రాలకు అనగా వేములవాడ,బూరుగుపల్లి,కదిలి,కాల్వ జాతరలు ఉన్నందున ఈ రోజు మహిళా దినోత్సవం జరుపుకున్నారు.ముఖ్య అతిథులు గా డి. ఆర్.డివో.శ్రీమతి విజయలక్ష్మి గారు మరియు నిర్మల్ ఆర్డీవో రత్నాకళ్యాణి గారు పాల్గొన్నారు.సృష్టి మూలం అమ్మ,గగనం,గమ్యం అన్నీ తానై ప్రొద్దునే లేస్తూనే ఇంటి పనులు అన్ని ముగించుకుని అన్ని రంగాల్లో ఈ రోజు ముందుంటున్న సంగతి తెలిసిందే.రాజకీయాల్లో చదువులో ఉద్యోగాల్లో అన్నిటా ముందున్న మహిళను గౌరవించ వలసిన బాధ్యత అందరిపైన ఉందని, మహిళను గౌరవించాలని,తల్లిగా,భార్యగా,చెల్లిగా,ఎన్నో పత్రాల్లో లీనమయి సేవలందిస్తుందని పలువురు కొనియాడారు.ఆర్టీసీ ఉద్యోగములో అత్యంత ప్రతిభ కనబరచిన మహిళా కండక్టర్లను సత్కరించారు.అలాగే నిత్యం ఆర్టీసీ బసులో ప్రయాణించే ముగ్గురు మహిళా ప్రయాణికులను సత్కరించారు .ఈ కార్యక్రమములో డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి,సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్,నవీన్ కుమార్,మహిళా ఉద్యోగులు కండక్టర్ డ్రైవర్లు మెకానిక్ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి.

**నిర్మల్ మార్చి 6, సూర్య మేజర్ న్యూస్**

మహాశివరాత్రిని పురస్కరించుకొని 07.03.2024 గురువారం నుండి వేములవాడకు 30 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డి తెలిపారు.ఛార్జి:పెద్దలకు 220/-రూ!!లుపిల్లలకు 120/-రూ!!లు ఉంటుందని తను తెలిపారు.శివరాత్రి శుక్రవారం రోజు నిర్మల్ పరిసర ప్రాంతాలలో గల ప్రముఖ శైవ క్షేత్రాలు బూరుగుపల్లి,కదిలి,శ్రీరాంసాగర్,కాల్వ కు కూడా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తను పేర్కొన్నారు.ఈ యొక్క శివరాత్రి ప్రత్యేక బస్సులకు కూడా మహాలక్ష్మి స్కీమ్ ద్వారా ఉచిత ప్రయాణం వర్తిస్తుందని భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొని మహాశివుని కృపకు పాత్రులు కాగలరని డిపో మేనేజర్ పేర్కొన్నారు.

## బెల్లంపల్లి కన్నాల రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమ ప్రారంభోత్సవం

### - రైతు వేదికలో రైతులకు వారంలో రెండు రోజులు శిక్షణ కార్యక్రమాలు- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

**బెల్లంపల్లి, మార్చి 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కన్నాలలో రైతు వేదికలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం, రైతు నేస్తం, రైతు వేదిక వీడియో కాన్ఫరెన్సింగ్ అనుసంధానం, కార్యక్రమం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కి స్వాగతం పలికిన టి పి సి సి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ఎంపీపీ శ్రీనివాస్ మరియు స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ అధికారులు, అనంతరం కన్నాల రైతు వేదికలో నూతనంగా ఏర్పాటు చేసిన టెలివిజన్ ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన రైతులందరికీ చూపించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వారంలో రెండు రోజులు రైతులకు రైతు వేదికలో శిక్షణ కార్యక్రమాలు



ఉంటాయని దీని ద్వారా రైతులకు శాస్త్రవేత్తలకు వ్యవసాయ అధికారులకు సమన్వయలోపం లేకుండా వారికి వచ్చే కష్టనష్టాలను వ్యవసాయ పంట యొక్క దిగుబడికి సూచనలను సులువుగా నేర్చుకోవడానికి వీలవుతుందని, దీని ద్వారా రైతులందరికి పంట దిగుబడి పెరుగుతుందని, అదేవిధంగా అతి తొందరలో రైతులందరికీ పంట బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, ఈ పథకం ద్వారా పంట వేసే ప్రతి రైతుకు పంట బీమా చేపిస్తే, పంట నష్టపోతే వర్షం ద్వారా లేదా పురుగు ద్వారా లేదా వరద ద్వారా ఎటువంటి కారణాల చేతనైనా, పంట నష్టపోయినట్లైతే దానికి పూర్తి నష్ట పరిహారం పంట బీమా ద్వారా రైతులకు చెల్లించడం జరుగుతుందని, దీని ద్వారా రైతులు నష్టపోకుండా అధైర్య పడకుండా ఉంటుందని, కాబట్టి దీన్ని అందరూ వినియోగించుకోవాలని, రైతులు ఆనందాంగా ఉంటేనే రాష్ట్రం ఆనందంగా ఉంటుందని, దీని ద్వారా రైతుల యొక్క ఆత్మహత్యలన్నిటినీ పూర్తిగా నియంత్రించడం జరుగుతుందని, రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకోవడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఇంకా ముందు ముందు రైతులందరికీ అనేక రకాల సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు బెల్లంపల్లి మండల రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించడం జరిగింది.

# అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



**- ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**నిర్మల్ మార్చి 6, సూర్య మేజర్ న్యూస్**

అన్నదాతకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'రైతు నేస్తం' పేరిట రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం వర్చువల్ ద్వారా శ్రీకారం చుట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కడెం మండలం కేంద్రంలోని రైతు వేదిక నుండి ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరుల సందేశాలను, ఆదర్శ రైతుల అనుభవాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్థానిక రైతులతో కలిసి కలెక్టర్, ఎంఎల్ఏ తిలకించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతను సాగు రంగానికి అనుసంధానం చేస్తూ, రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. తొలివిడతగా 110 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థను సమకూర్చడం జరిగిందని, దశల వారీగా వచ్చే ఉగాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలకు దీనిని విస్తరించనుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రతి మంగళ, శుక్రవారం నాడు వారంలో రెండు రోజులు నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించుకునే వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. ప్రధానంగా పంటల సాగుకు అయ్యే పెట్టుబడిని తగ్గించుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్ధతులపై సలహాలు, సూచనలు, మెళకువలు తెలుసుకునేందుకు రైతు నేస్తం ఎంతగానో దోహదపడుతుందని సూచించారు. శాసన సభ్యులు మాట్లాడుతూ, రైతులు సేంద్రీయ వ్యవసాయం, పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నందున వారిని ఆదుకోవాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం అన్ని రకాల పంటలకు పంటల బీమా వర్తింపజేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుందన్నారు. ప్రభుత్వమే పూర్తిగా బీమా ప్రీమియం భరిస్తూ, వచ్చే వానాకాలం సీజన్ నుండి పంటల బీమా పథకాన్ని అమలు చేయనుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ప్రతి రైతు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రైతులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఏఈఈ రవికుమార్ పై చేసిన ఆరోపణలు అవాస్తవం..తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు

**కడెం,మార్చి6,సూర్య మేజర్ న్యూస్**

సదర్మాట్ కాలువ నీటి విడుదలపై పలువురు రైతులు ఏఈఈ రవికుమార్ పై డబ్బులు తీసుకున్నారని చేసిన ఆరోపణలు అవాస్తవమని అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ ఖండించారు. బుధవారం సాయంత్రం కడెం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ తో కలిసి వారు మాట్లాడారు కొందరు వ్యక్తులు కావాలనే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ను టార్గెట్ చేసి వ్యక్తిగతంగా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఒక ఇంజనీర్ స్థాయిలో ఉన్న వ్యక్తిపై డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు. ఈ ఘటనపై ఈరోజు కడెం ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విటల్కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. రేపు కలెక్టర్కు ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, సంబరాజు, అశ్విన్, జకీర్, రాజేందర్ రెడ్డి, సర్వర్గొద్దిన్, కిరీటి, గణేష్,వీరన్న, విఠల్,రవి,రాజు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ తహసీల్దార్ కన్నుమూత

**ముధోల్,06మార్చ్,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ కి చెందిన రిటైర్డ్ తహసీల్దార్ లాలు తాటివార్ మంగళవారం మృతి చెందారు. ఈయ న గత కొన్ని సంవత్సరాలుగా లోకేశ్వ రం తాసిల్దార్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. అనారోగ్య కారణం వల్ల మృతి చెందినట్లు కుటుం బీకులు తెలిపారు.దీంతో నియోజక వర్గంలోని పలు శాఖల అధికారులు ఆయన అంత్యక్రియలకు పెద్ద సం ఖ్యలో వచ్చారు.లాలు తాటివార్ తహసిల్దార్ గా ఉన్నప్పుడు చేసిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు.ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యున్ని సన్మానించిన మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు

**లోకేశ్వరం,మార్చ్ 06,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ ఎముకల వైద్యులు డా.ప్రమోద్ చంద్ర రెడ్డి ని బుధవారం లోకేశ్వరంలోని కె.వి.ఆర్ మాల్ లో మా అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ యం.ఆంజనేయులు,మండల ప్రముఖులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య రాజన్న హాస్పిటల్ వైద్యులు సందీప్,లోకేశ్వరం ఎంపీటీసీ జయ సాగర్ రావ్,కాండ్లి ఎంపీటీసీ దత్తురామ్ పటేల్,మాజీ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ చిన్నారావ్,మాజీ లోకేశ్వరం సర్పంచ్ శ్రీధర్,గడ్ చంద మాజీ సర్పంచ్ వేంకట రావ్,ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కె.వెంకట్ రావ్,బిఆర్ఎస్ నాయకులు గంగయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు 100 శాతం వసూలు చేయాలి..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,06మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని గ్రామపంచాయతీలలో బకాయి ఉన్న పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావుతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో పన్నుల వసూలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పన్నుల వసూలులో జిల్లా సగటు 70 శాతంగా ఉందని, గ్రామపంచాయతీ పరిధిలో బకాయి ఉన్న పన్నులను మార్చి 15వ తేదీ లోగా 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని కన్నెపల్లి, భీమిని మండలాలు ముందంజలో ఉన్నాయని, జిల్లాలోని మిగిలిన మండలాలలో వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండలాల వారిగా గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పన్నుల వసూలు పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆస్తి పన్ను చెల్లించని వారికి నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి, నిర్ణీత గడువులోగా చెల్లించని పక్షంలో సీజ్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పెంబి ఎస్సైగా ఆర్ శంకర్

**పెంబి, మార్చ్ 6, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి నూతన ఎస్సైగా ఆర్ శంకర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన పలువురు ఎస్సైల బదిలీలలో పెంబిలో పని చేసిన ఎస్సై హన్మాండ్లు నర్సాపూర్ బదిలీ అవడంతో ఎస్సై ఆర్ శంకర్ పెంబికి బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు.

